జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ ఆదివారం 31 మే 2026 సంపుటి : 16 సంచిక : 118 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## గోదావరి పరీవాహక ప్రాంతంలో అక్రమ తవ్వకాలు

రైతుల పేరిట టిప్పర్ల ద్వారా తరలింపు

అందినకాడికి దోచుకుంటున్న అక్రమార్కులు

నిత్యం వందల ట్రిప్పులు..ధ్వంసమవుతున్న రోడ్లు

అతివేగంతో చోటుచేసుకుంటున్న ప్రమాదాలు

పట్టించుకోని సంబంధిత అధికారులు

మండలంలో నల్లమట్టి వ్యాపారం జోరుగా సాగుతున్నది. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కొందరు అక్రమార్కులు పెద్ద పెద్ద యంత్రాల ద్వారా మట్టి తవ్వకాలు చేపట్టి, టిప్పర్ల ద్వారా తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అక్రమార్కులందరూ సిండికేట్‌గా మారడం గమనార్హం. గ్రామాల్లో పెద్దమనుషులుగా చెలామణి అయ్యే వారికి డబ్బులు ముట్టజెప్పి నల్లమట్టి దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. వారం పది రోజులుగా నందిపేట్ మీదుగా ఆర్మూర్ చుట్టుపక్కల మండలాలకు నిత్యం టిప్పర్ల ద్వారా నల్లమట్టిని తరలిస్తున్నారు నల్లమట్టి తవ్వకాలకు అసలు వీరు అనుమతి తీసుకున్నారా లేదా అనేది ప్రశ్నార్థకం. నల్లమట్టిని తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకొని ఎంతో మంది గాయపడిన సందర్భాలూ ఉన్నాయి. ఈ సీజన్‌లోనూ చౌడమ్మ కొండూర్ దారిలో టిప్పర్ ఢీకొని బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదాలపై గతేడాది చౌడమ్మ కొండూర్ గ్రామస్తులు రాస్తారోకోలు, నిరసనలు చేసినప్పటికీ నల్లమట్టి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడలేకపోయింది.

**నిర్మల్ జిల్లా నుంచి మట్టిని తవ్వే యంత్రాలు..**

చౌడమ్మ కొండూర్, ఉమ్మెడ, అలాగే గోదావరి నదికి అవతలి ఒడ్డున ఉన్న నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామానికి సమీపంలోని గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి మట్టిని తవ్వే మిషన్లను తీసుకువచ్చి టిప్పర్లలో నింపుతూ వ్యాపారం సాగిస్తున్నారు. గోదావరిలో నీరు తగ్గిన కొద్దీ నల్ల మట్టిని తవ్వకాలు జోరుగా చేపడుతున్నారు. ఓవర్‌లోడ్‌తో ఇటీవల కాలంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఓవర్‌లోడ్ కారణంగా ఈమధ్యకాలంలో వేసిన రోడ్లు సైతం గుంతలు ఏర్పడి దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం ఓవర్‌లోడ్ తగ్గినా, వాహనాల వేగం నియంత్రించిలేకపోతున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ, మైనింగ్, రెవెన్యూ, రవాణా, పోలీసుశాఖ అధికారులు స్పందించి నల్లమట్టి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



రైతు బంధు,వడ్ల బోనస్ గాలికి

రెండు రోజుల్లో ధాన్యం తరలించకపోతే రైతుధర్నానిర్వహిస్తాం

మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

## స్నేహ సంఘాల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహణ




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మహిళా వారోత్సవాల లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్‌మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడోలెసెంట్ (స్నేహ) కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ సంఘాల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు, యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలి

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మానం**
**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**




**కామారెడ్డి ప్రతినిధి మే.(ప్రజా జ్యోతి)** పోలీసు శాఖకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఏ. సాయిలు (ఏఎస్ఐ, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్) ని కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి పాల్గొని, పదవీ విరమణ పొందిన అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో సేవలందించిన ఏ. సాయిలు సేవలను కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు శాఖకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేందుకు ఇది ఒక కొత్త అధ్యాయమని తెలిపారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, మానసిక ప్రశాంతత కోసం సానుకూల దృక్పథంతో జీవించాలని సూచించారు. అలాగే, పదవీ విరమణ అనంతరం అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే శాఖ తరఫున పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. ఏ. సాయిలు 1990 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, వివిధ హోదాల్లో సేవలందిస్తూ దాదాపు 36 సంవత్సరాలపాటు ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందారు. చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులు, ఆనందాలతో గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కరతాళధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్ కుమార్, శ్రీ కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకేవైసి చేయించుకూనే లా కార్డుదారులకు అవగాహన కల్పించాలి



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )**30మే మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రంజిత్ కుమార్ రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో రేషన్ కార్డుదారుల ఈకేవైసీ ప్రక్రియపై ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో సరుకులు పంపిణీ చేయడంలో ఇబ్బంది అవుతుందని డీలర్లకు స్పష్టం చేశారు.ఈకేవైసి చేయించుకోని కార్డుదారులకు అవగాహన కల్పించి,ప్రక్రియ పూర్తి చేయడంలో డీలర్లు చొరవ చూపాలని తహసిల్దార్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు,రేషన్ పంపిణీలోపారదర్శకత,సమయపాలన పాటించాలని,డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయి బాబా,సిబ్బంది సాయిలు, రేషన్ డీలర్లు షబ్బీర్ పటేల్, మాధవ్ రావ్ పటేల్, హనుమంత్ రెడ్డి,సంతోష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

**రైతు బంధు,వడ్ల బోనస్ గాలికి**
**రెండు రోజుల్లో ధాన్యం తరలించకపోతే రైతుధర్నానిర్వహిస్తాం**
**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**





**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి):** ధాన్యం సేకరణలో కాం గ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.ధాన్యం కొనుగోళ్లను రెండు రోజుల్లో పూర్తి చేయాలని లేని యెడల రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ,ధాన్యం తూకం వేయడం, రైస్ మిల్లులకు తరలించడంలో నిర్వాహకులు అలసత్వం ప్రదర్శించారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రోజుల తరబడి ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నెలల తరబడి ధాన్యాన్ని తరలించకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చేటని వాపోయారు.మాల్తుమ్మెద గ్రామంలోని కోనుగోలు కేంద్రంలో కిలోమీటర్ల మేర ధాన్యం బస్తాలు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రంలో సుమారు 6వేల బస్తాలు తూకం వేసి నెలలు గడుసున్న తరలించడం లేదని అన్నారు. రైతులు అకాల వర్షానికి ధాన్యం ఎక్కడ తడిసిపోతుందో అనే భయంతో తక్కువ ధరలకే దళారులకు అమ్ముకొనే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసం రైతులను వాడుకుందని,రైతు బంధు,వడ్లకు బోనస్ ఇచ్చిన దాఖలు లేవని ఎద్దేవా చేశారు.మాల్తుమ్మెద గ్రామంలో ఇప్పటివరకు 30లారీల ధాన్యాన్ని మాత్రమే తరలించారని,ఇంకా 70 లారీల ధాన్యం నిలువ ఉందని,అధికారుల మధ్య సమన్వయం కొరవడడంతోనే ధాన్యం కోనుగోలు పక్రియ సజావుగా సాగడంలేదని,రైస్ మిల్లర్లు,లారీ డ్రైవర్లు,కాంగ్రెస్ నాయకులు కలిసి రైతులను దోచుకుంటున్నారని ధ్వజంమెత్తారు.రోజుల తరబడి ధాన్యం అరబెట్టి,కాపల ఉంటున్న రైతులు అరిగోస పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆరోపించారు.రాష్ట్రంలో ఎక్కడ చుసిన ఇదే పరిస్థితి ఉందని,ముఖ్యమంత్రి ఏమో నాలుగు రోజుల క్రితం మీడియా సమావేశంలో 80శాతం పూర్తయింది ఇంకా 20శాతంమే ఉందని ఏవిధంగా తెలుపారో ముఖ్యమంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.కోనుగోలు కేంద్రంలో రైతులు అరిగోస పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.కేసీఆర్ చేయూతతో రాష్ట్రంలో వరిసాగు పెరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కు వడ్ల కొనుగోలు చేతకావడం లేదని విమర్శించారు.కొనుగోళ్లలో జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తే గన్నీ బ్యాగులు, హమాలీలు,నిల్వ చేసేందుకు గోదాంలు,లారీల సమస్యలను తెలుపుతున్నారు తప్పా ఎక్కడా రైతుల కోసం ఆలోచించడం లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కేవలం మీడియా సమావేశాలకు పరిమితం అయ్యారు కానీ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్య విన్నపాపాన పోలేదని పేర్కొన్నారు.రెండు రోజుల్లో కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కోనుగోలు చేసి తరలించాలని లేకపోతే ప్రభుత్వ అసమర్థను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి,రైతులతో కలిసి రైతుధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,జనార్దన్ గౌడ్,సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మురళి,నారాయణ,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'రహదారి వీరుల' పథకంపై కలెక్టర్ సమీక్ష:

ప్రమాద బాధితులను కాపాడితే రూ. 25,000 బహుమతి



**కామారెడ్డి ప్రతినిధి మే 30. (ప్రజాజ్యోతి)** రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన 'రహదారి వీరుల' (రహవిర్) పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకం అమలు తీరు పై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ప్రజలు తక్షణమే స్పందించి బాధితులకు సాయం చేయాలని, ప్రతి ఒక్కరూ 'రహదారి వీరులు'గా మారాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్నవారిని సకాలంలో కాపాడిన వారికి ప్రభుత్వం తరఫున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుఈ పథకాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 'డిస్ట్రిక్ట్ అప్రిసియేషన్ కమిటీ' (డిస్టిక్ అప్రెసిషన్ కమిటి) ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ), జిల్లా రవాణా అధికారి (డిడిఓ), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) బాధ్యతలు నిర్వర్తిస్తారని ఆయన వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## అక్షర దీపం వెలిగిద్దాం..

గాంధారిలో ఉల్లాస్‌కు మహిళల భారీ ర్యాలీ




**గాంధారి, మే 30 (ప్రజాజ్యోతి)** మహిళల్లో అక్షరాస్యతపై చైతన్యం పెంపొందించడంతో పాటు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాంధారి మండల కేంద్రంలో శనివారం మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉల్లాస్ కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరిస్తూ నినాదాలతో మండల కేంద్రాన్ని మార్మోగించారు.మహిళల విద్య, సాధికారత, సమాజాభివృద్ధికి అక్షరాస్యతే పునాదిగా నిలుస్తుందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య అందించేలా ఉల్లాస్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యంతో నిర్వహించిన ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షురాలు నీల శారద, వీవోఏలు లక్ష్మీదేవి, లక్ష్మీప్రియ, ఏపీఎం ప్రసన్న కుమార్, సీసీ గొర్రె రాములు తదితరులు పాల్గొన్నారు. మహిళలందరూ విద్యావంతులు కావాలనే సంకల్పంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మే 30. (ప్రజాజ్యోతి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. రహదారుల వెంబడి ఉన్న ఆక్రమణలు ప్రమాదాలకు దారితీస్తున్న నేపథ్యంలో వాటి తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా హైవేల వెంట ఉన్న హోటళ్లు, భోజనశాలలకు అనధికారికంగా ఏర్పాటు చేసిన ప్రవేశ మార్గాలను తొలగించి, నిబంధనల ప్రకారం మాత్రమే రాకపోకలు ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై వన్యప్రాణుల సంచారం కారణంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జంతువుల అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రతిపాదనలను వేగవంతం చేయాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన అనుమతులు త్వరితగతిన పొందేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అక్కడ భద్రతా సూచికలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేగ నియంత్రణ కోసం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు, మల్లుపేట, గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలు వంటి ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, షెవ్రాన్ మార్కింగ్‌లు మరియు ఇతర రహదారి భద్రతా సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, పోలీస్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ, అటవీ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్నేహ సంఘాల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహణ







ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 30. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మహిళా వారోత్సవాల లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్‌మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడోలెసెంట్ (స్నేహ) కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ సంఘాల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు, యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్నేహ కార్యక్రమం ద్వారా కిశోర, కిశోరీలలో ఆరోగ్యం, పోషకాహారం, భద్రత, విద్య, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. తమ సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచడంతో పాటు సమాజాభివృద్ధికి తోడ్పడేలా యువత ముందుకు రావాలని సూచించారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న సభ్యులు విద్య, ఆరోగ్యం, బాల్య వివాహాల నిరోధం, మహిళా సాధికారత, పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులను కలెక్టర్ అభినందించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం మహిళలను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉల్లాస్ (అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్లాంగ్ లర్నింగ్ సర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో అక్షరాస్యత పరీక్షలు రాసిన మహిళలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల అక్షరాస్యత కుటుంబం, సమాజ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. చదువుకోవాలనే సంకల్పంతో ముందుకు వచ్చి అక్షరాస్యత పరీక్షలు రాయడం అభినందనీయమని పేర్కొన్నారు.

జిల్లాలో ఉల్లాస్ ద్వారా 16331 మంది మహిళలు అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు వ్రాసారని తెలిపారు. విద్య ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగి కుటుంబ నిర్ణయాల్లో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత పురోగతి సాధించగలరని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు రాసిన మహిళల కృషిని కలెక్టర్ అభినందించారు. అనంతరం వారికి శాలువాలు, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, డిపిఎం శ్రీనివాస్, గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ అధికారులు, స్నేహ సంఘాల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లిలో ఉచిత ఛాతి వైద్య శిబిరం

**ఎక్స్‌రే మిషన్‌తో గ్రామ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు**

**30 సంవత్సరాలు పైబడిన మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో హాజరు**

**ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం : వైద్య బృందం**






**కామారెడ్డి రూరల్, మే30 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత ఛాతి వైద్య శిబిరం గ్రామ ప్రజల్లో విశేష స్పందన పొందింది. జిల్లా ప్రధాన కార్యాలయం నుండి ప్రత్యేకంగా వచ్చిన ఛాతి వైద్య నిపుణుల బృందం గ్రామంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధునిక పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్‌ను గ్రామానికి తీసుకువచ్చి ప్రజలకు అక్కడికక్కడే ఛాతి సంబంధిత పరీక్షలు నిర్వహించడం విశేషం. సాధారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, అందుకే ముందస్తు ఆరోగ్య పరీక్షలు అత్యంత అవసరమని వైద్యులు సూచించారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులు, టిబి, శ్వాసకోశ సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వైద్య బృందం పేర్కొంది.

30 సంవత్సరాలు పైబడిన మహిళలు మరియు పురుషులు ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి ఒక్కరిని నమోదు చేసి పరీక్షలు నిర్వహించారు. ఎక్స్‌రే పరీక్షలతో పాటు రోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. కొంతమందికి మరింత వైద్య పరీక్షలు అవసరమని గుర్తించి జిల్లా ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఛాతి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి నేరుగా వైద్య బృందం రావడం వల్ల ఆసుపత్రులకు వెళ్లే ఇబ్బందులు తగ్గాయని, పేద ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలో ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహించాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా కామారెడ్డి మండలం క్యాసంపల్లిలో నిర్వహిస్తున్న "టీబి ముక్తి భారత్ అభియాన్" ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ రవీందర్ గౌడ్, ప్రోగ్రామ్స్ అధికారి డాక్టర్ ప్రదీప్ కలిసి పరిశీలించారు. పోర్టబుల్ ఎక్స్‌రే ద్వారా వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**ఫ్రీ పుస్తకాలు, ప్రతిరోజు పౌష్టికాహారం**

**నాణ్యమైన విద్య, సదుపాయాలు**

**కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటు**

**ఎంఈఓ ఆనంద్ రావు**

**రామారెడ్డి మే 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంనకు ఈ విద్యా సంవత్సరము నుండి నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఎంపీపీ ఎస్ రామారెడ్డి, అన్నారం, ఉప్పల్వాయి, కన్నాపూర్ గ్రామాల పాఠశాలలను అప్గ్రేడ్ చేయడం జరిగింది.

ఈ పాఠశాలల యందు నాలుగు సంవత్సరాలు పైబడిన విద్యార్థులు యూకేజీ స్థాయి పిల్లలు చదువుకునే అవకాశం ఉంటుంది. మూడు సంవత్సరాలు పైన గల విద్యార్థులు అంగన్వాడి పాఠశాలకు,నాలుగు సంవత్సరాలు దాటిన విద్యార్థులు ప్రీ ప్రైమరీ పాఠశాల యందు చదువుకునే అవకాశం ఉంటుంది.మద్దికుంట, గిద్ద పాఠశాలలలో కూడా ప్రీ ప్రైమరీ గత విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభం అయినవి అక్కడ విద్యార్థులకు ప్రభుత్వం ఆటపాటలతో విద్య నేర్చుకొనుటకు ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కలగజేసింది. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ప్రభుత్వము ఆట వస్తువులు అందజేయడం జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించగలరని ప్రభుత్వ పాఠశాల యందు ఉదయం టిఫిన్ పాలు రాగి జావా మధ్యాహ్నం లంచ్ నోట్బుక్స్ టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్స్ ముఖ్యంగా ఆటపాటలతో కూడిన విద్యను పాఠశాల యందు అందించబడుతుందని మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు తెలిపారు. ఇన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా ఈ యొక్క అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు.

## కమ్మర్ పల్లి మండల విద్యా వనరుల కేంద్రానికి చేరిన పాఠ్య, నోట్ పుస్తకాలు



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే – 30 :** మండలశీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు ప్రభుత్వం కేటాయించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు భారీ సంఖ్యలో మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నట్టు శనివారం మండల విద్యాధి కారి నేర ఆంధ్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు . ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం 13,310 పాఠ్య పుస్తకాలతో పాటు, వారి వ్రాతపూర్వక అవసరాల కోసం 18,800 నోట్ బుక్కులు కూడా వచ్చాయని తెలిపారు.?ఈ పుస్తకాలను క్లస్టర్ వనరుల వ్యక్తులు (సీఆర్పీలు) బి. అంజయ్య, పి. అంజయ్య, రాజేష్, లలిత, మరియు రతన్ లు ప్రత్యేకంగా దగ్గరుండి మండల విద్యా వనరుల కేంద్రానికి తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇక్కడకు చేరిన పుస్తకాలను త్వరలోనే ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించి, వారి ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ....



**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయ్యపల్లి రాజు గత ఐదు సంవత్సరాల క్రితం కాలికి ఇన్ఫెక్షన్ కావడంతో ఒక కాలును తీసేసారు.గత నాలుగు రోజుల క్రితం తన యొక్క మరో కాలును కూడా కోల్పోవడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీమంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించి,మనోధైర్యం కోల్పోద్దని పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్త రాజుకు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,జనార్దన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి,గ్రామా సర్పంచ్ లక్ష్మి నారాయణ,ఉప సర్పంచ్ జయరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మొరం కు ఇబ్బందులు కలిగించవద్దు

బిజెపి మండల అధ్యక్షుడు నోముల సందీప్





**రామారెడ్డి మే 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో ఇందిరమ్మ గృహాలు, అదేవిధంగా సొంతంగా గృహ నిర్మాణాలు చేపట్టే వాళ్లకు ఇండ్లకు ఇసుక కు, మొరంకు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అని బిజెపి మండల అధ్యక్షులు నోముల సందీప్ అన్నారు. ఈ విషయంపై తాసిల్దార్ ఉమలత కు మరియు స్థానిక ఎస్సై పి.రాజశేఖర్ కి వినతి పత్రం శనివారం ఇవ్వడం జరిగింది.ఇండ్లు కట్టుకునే ఇసుకకు మరియు మొరం కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి మరియు వాళ్లకు పర్మిషన్స్ ఇవ్వాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు గడ్డం ప్రసాద్, బిజెపి యువమోర్చ జిల్లా కార్యదర్శి ఇసాయిపేట నరేష్ ,ఈ కార్యక్రమం లో ఇతర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.ం

# పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం





**రామారెడ్డి మే 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రామారెడ్డి గ్రామపంచాయతీ ప్రాంగణంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతినెల ప్రభుత్వం 30వ తేదీన తెలంగాణలోని గ్రామాల్లో నిర్వహించాలని ఆదేశాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్సీ, ఎస్టీల పై వివక్షతను అరికట్టడం, కులరహిత సమాజంగా మార్పు తేవాలని, సమాన సౌభ్రాత్వం కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరియు సమాజంలో సమానత్వం పై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, స్థానిక ఎస్సై పి. రాజశేఖర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, కారోబార్ శ్రీధర్, జిపిఓ దుర్గాప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల కార్యక్రమాలతో గ్రామాల్లో విద్యా చైతన్యం

## 600 మంది మహిళలకు సన్మానం

## మహిళా సాధికారతకు అక్షరాస్యతే బాట

## :ఏపీఎం రాజారెడ్డి



**కామారెడ్డి రూరల్, మే 30: ప్రజా జ్యోతి** ప్రజ పాలన -- ప్రగతి ప్రణాళికలలో భాగంగా రాజంపేట మండలంలోని బసవన్నపల్లి, ఆరుగొండ, కొండాపూర్, తలమర్ల, ఎల్లారెడ్డిపల్లి, గుండారం తదితర గ్రామాలలో "ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల" అవగాహన కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలలో అక్షరాస్యతను పెంపొందించడం, విద్య పట్ల ఆసక్తిని కలిగించడం, ప్రతి మహిళ చదువుకోవాలనే సంకల్పాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించి మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చదువు కేవలం అక్షరాలను నేర్చుకోవడానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి మూలాధారమని తెలియజేశారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబ ఆరోగ్యం, పిల్లల విద్య, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల వినియోగం వంటి అంశాలలో మెరుగైన ఫలితాలు సాధించగలరని వివరించారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్టే" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. తల్లి విద్యావంతురాలైతే కుటుంబ భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని, మహిళల్లో విద్య పెరిగిన కొద్దీ సమాజంలో చైతన్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు కూడా పెరుగుతాయని అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంకా చదువుకు దూరంగా ఉన్న మహిళలను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందించారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలని, నేర్చుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదని ఉల్లాస్ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. నేటి డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య సేవలు, డిజిటల్ లావాదేవీలు వంటి అంశాలను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అక్షరాస్యత ఎంతో అవసరమని వివరించారు. అదేవిధంగా మే 25 నుండి మే 30 వరకు నిర్వహిస్తున్న మహిళా శక్తి వారోత్సవాలలో భాగంగా వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఏప్రిల్ 28న నిర్వహించిన ఉల్లాస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సుమారు 600 మంది మహిళా సభ్యులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. విద్యను అభ్యసించి విజయాన్ని సాధించిన మహిళలను అభినందిస్తూ నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఇతర మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఏపీఎం రాజారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాల అభివృద్ధితో రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. అక్షరాస్యతతో కూడిన సమాజ నిర్మాణమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సాయిబాబా, సాయిలు, దుర్గాప్రసాద్, గంగాప్రసాద్, వీవోఏలు సుమలత, హేమలత, సుజాత, శ్రీలత, రజిత, సాయిలు, ఇందిరా, భాగ్యలక్ష్మి, స్వప్న, స్వరూప, నాగలక్ష్మి, రాజు, శ్రీలేఖ, శ్రీనివాస్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు చేపూరి లత, ప్రేమల, దేవమ్మ, సుమలత, సిద్ధమ్మ, ఇందిరా, పద్మ, శిరీష, త్రివేణి, లావణ్య, సంతోషిని, యాదమ్మ, మంజుల, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "అమ్మకు అక్షరమాల -- కుటుంబానికి వెలుగుబాట" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామీణ మహిళలలో విద్యా చైతన్యాన్ని పెంపొందించి మహిళా సాధికారతకు బాటలు వేస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 30** బీబీపేట్ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ ఉప్పాల సాద్విక-సాయినాథ్ మరియు గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బీ.పి,షుగర్ పరీక్షలు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు, వరీబీజము,బీజకుట్టు, గడ్డలు,కణతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచి సంబంధిత సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్,చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు,నడుము నొప్పులు,ఊపిరితిత్తుల సమస్యలు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి 110 మందిని హాస్పిటల్ కి రెఫర్ చేయడం జరిగింది. వీరిని హాస్పిటల్ కి తరలించి ఆపరేషన్స్ ఉచితంగా చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాల సద్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్,, మరియు వివిధ వార్డు సభ్యులు వైద్య సిబ్బందితో పాటు డాక్టర్లు ప్రీతి,దియా, చరిష్మా,ధాత్రి,కౌశిక్, రిత్విక్ మార్కెటింగ్ ఇంచార్జులు వెంకటాద్రి,రాకేష్, రాఘవేంద్ర రెడ్డి నర్సింగ్ ఇంచార్జ్,కవిత,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, ఎరువుల వెంటనే ధరలను తగ్గించాలి

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు

## పి రామకృష్ణ డిమాండ్





**సిరికొండ( ప్రజా జ్యోతి)మే 30** సిరికొండ మండల కేంద్రంలో దేశం లో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగశీ నిత్య దరిద్రం లో బతుకుతున్న ప్రజలల పై పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం హేయమైన పాలనకు నిదర్శనం అని రామకృష్ణ దుయ్య బట్టారు కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్,ఎరువుల, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, అయన డిమాండ్ చేసారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపు భాగంగా సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో. తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిరసన కార్యక్రమానికి ~ాఖమీా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ అధ్యక్ష త వహించిన కార్యక్రమం లో పిట్ల రామకృష్ణ మాట్లాడుతూ. .. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్ నిత్యవసర సరుకులు ,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచి పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. ఆదాని అంబానీ ఆస్తులు పెంచడానికే పాటుపడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ అమలు చేస్తామని డాంబికలు పలికి నేడు ఆచరణలో ప్రజలకు పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. వ్యవసాయం లో పూర్తిగా విద్యుత్ పై అదారపడి నడుస్తున్న రైతుల నడ్డి విరిచే బీజేపీ కుట్రలకు కాంగ్రెస్ తల వొగ్గి విద్యుత్ ట్రాన్సపార్మర్స్ కు మీటర్లు బిగింపుకు పునుకోవడం షోచనియమన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ప్రజల, రైతులకు యమపాషాలు వదులుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి దీ=ూ నాయకులు పాల్గొని సంఘీభావం తెలుపగా, దీ=ూ జిల్లా నాయకుల తోట రాజన్న ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు, మల్కి లింబన్న, సాయి రెడ్డి, దామోదర్, ఈ రమేష్,
ఎస్ కిషోర్,బి కిషోర్, అనీష్, ఆశిష్, గ్యామ గంగన్న, పి ఎల్లన్న, జె రాజు,
పి నర్సాయ్య,
బట్టు సాయిలు.
దీ=ూ నాయకులు. భూషణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిషన్, సిరికొండ సర్పంచ్ సాయి, సురేందర్,
కే శ్రీనివాస్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐకేపీ ద్వారా 1 లక్షా 32వేల 965 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసాం

జిల్లా డిపిఎం సాయిలు



**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి)**: జిల్లాలో ఐకేపీ ద్వారా 1 లక్షా 32వేల 965 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసామని జిల్లా ఐకేపీ డిపిఎం సాయిలు తెలిపారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని వదలపర్తి,చీనూరు,ధర్మారెడ్డి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని,తూకం వేసిన బస్తాల అధికంగా ఉన్న కేంద్రాల్లో లారీలను అదనంగా సమకూర్చాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న వేల వరి ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు పూర్తిస్థాయిలో కప్పి ఉంచాలని రైతులకు సూచించారు. జిల్లాలో ఐకేపీ ద్వారా 174 కొనుగోలు కేంద్రాల ద్వారా 12వేల 500 రైతుల నుంచి ఒక లక్షా 32వేల 965 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేశామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏపీఎం రాంనారాయణ గౌడ్,సీసీలు దత్తు,రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల్ టాపర్ కు ట్రిపుల్ ఐటీ సీటు...





**నాగిరెడ్డిపేట్,మే30(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు రంగి శ్రీదీప్,హర్షిత్ లు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు .తెలంగాణ రాష్ట్రంలో గత ఏప్రిల్ లో విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు 574 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన రంగి శ్రీదీప్,అదే పాఠశాలకు చెందిన హర్షిత్ లు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ విద్య అందుబాటులోకి వచ్చినట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద పడుతున్నారు. రాబోవు రోజుల్లో విద్యార్థులు మరింత ఉన్నత స్థానంలో నిలవాలని పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రంగి శ్రీదీప్,హర్షిత్ లు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించటం మండల,గ్రామ ప్రజలు విద్యార్థినిని అభినందించారు .

# ముషీర్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి

## లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా

## నాణ్యతతో పనులు పూర్తి చేయాలని

## గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత





**సిరికొండ( ప్రజా జ్యోతి) మే 30** సిరికొండ మండలం ముసిర్ నగర్ గ్రామంలో ప్రభుత్వం పతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మిక తనిఖీ చేశారు గ్రామంలో కొనసాగుతున్న గృహ నిర్మాణాల పురోగతి పనుల నాణ్యత నిర్మాణ సామాగ్రి లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఆయన స్వయంగా పరిశీలించారు ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజలకు శాశ్వత గృహాన్ని సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రభుత్వం కట్టబడి పని చేస్తుంది . ప్రతి అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అనూష, గ్రామ సర్పంచ్ లస్కర్ ఉపసర్పంచ్ ధోని మోహన్,పంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దు. బోధన్ ఎంఈఓ నాగయ్య..

**ప్రజా జ్యోతి బోధన్ మే.. 30..** బోధన్ మండల విద్యాశాఖ అధికారి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించవద్దని ఆయన ఒక ప్రకటనలో సూచించారు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బుక్స్ యూనిఫామ్స్ అన్ని ప్రభుత్వమే భరిస్తుంది కాబట్టి మీ యొక్క పిల్లలను దయచేసి ప్రభుత్వ పాఠశాలలకు పంపండి ప్రైవేట్ పాఠశాలలకు పంపకండి అక్కడ నాణ్యమైన విద్య లేదు బిఈడి డిఈడి చేసిన ఉపాధ్యాయులు ఉండరు ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం చెప్తున్నారు కాబట్టి తమ పిల్లలను దయచేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలో హాజరు శాతం పెంచాలని ఎంఈఓ అన్నారు బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో ఈ సంవత్సరం నుంచి ప్రారంభించబడుతున్న ఇంటర్నేషనల్ గ్లోబల్ స్కూల్ కి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పటివరకు ఇవ్వలేదు గుర్తింపు లేని పాఠశాలలో పిల్లలు చేర్పించవద్దు. ప్రైవేట్ పాఠశాలలకు గుర్తింపు ఉన్న పాఠశాలలో పేర్లను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పేర్లను నోటీసు బోర్డుపై పెట్టడం జరిగింది. స్కూల్ కి 2006 2007 వరకు గుర్తింపు ముగిసిందని ఈ విషయం తల్లిదండ్రులు గమనించాలని విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్పించవద్దని ఎంఈఓ అన్నారు ప్రభుత్వ పాఠశాలలో మూడు బుక్కులు పుస్తకాలు ఇటువంటి సామాగ్రి అనుమతి లేకుండా బయటకు సప్లై చేయరాదు అన్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని బాగా దృష్టిలో పెట్టుకొని చూడాలన్నారు



# ఘనంగా నిజాంబాద్ రూలర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్మోహన్ జన్మదిన వేడుకలు

**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి) మే 30** నిజామాబాద్ రూలర్ నియోజకవర్గ ఇంచార్జ్, యువ నాయకులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారి జన్మదిన సందర్భంగా సిరికొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నారవాయిన శ్రీనివాస్ గారు, బీఆర్ఎస్ నాయకులు శ్రీ గుండు రాజేందర్ గారు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయాల్లో యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారు ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆశయాలను, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా జగన్మోహన్ గారు గుర్తింపు పొందారని అన్నారు. యువత, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మాజీ శాసనసభ్యులు నాయకులు టైగర్ బాజిరెడ్డి గోవర్ధన్ గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవను ధ్యేయంగా ఎంచుకున్న జగన్మోహన్ గారు భవిష్యత్తులో మరింత ఉన్నత రాజకీయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తు . ప్రజల ఆశీర్వాదాలు, పార్టీ కార్యకర్తల మద్దతుతో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. జన్మదినం సందర్భంగా శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని, ప్రజాసేవలో మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని, ప్రజల ప్రేమాభిమానాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# సాధారణ బదిలీలలో భాగంగా ఏఈఈ షేక్ అర్షద్‌కు వీడ్కోలు

**సిరికొండ(ప్రజా జ్యోతి :) మే 30**సాధారణ బదిలీలలో భాగంగా మండలం నుండి బదిలీ అయిన మిషన్ భగీరథ ఇంట్రా ఏఈఈ షేక్ అర్షద్ తన విధుల నిర్వహణలో సహకరించిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పనిచేసిన కాలం తనకు మధురమైన అనుభవంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారం, స్నేహపూర్వక ఆదరణ, అధికార యంత్రాంగం అందించిన మద్దతు వల్లే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగినట్లు తెలిపారు. మండల ప్రజలతో ఏర్పడిన అనుబంధం చిరస్మరణీయమని, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మండలం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సంతోషంగాఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా



పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు ఏఈఈ షేక్ అర్షద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలను కొనియాడారు. మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. బదిలీ అయిన నూతన స్థానంలో కూడా ఆయన విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# గోదావరి పరీవాహక ప్రాంతంలో అక్రమ తవ్వకాలు

మండలంలో నల్లమట్టి వ్యాపారం జోరుగా సాగుతున్నది. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కొందరు అక్రమార్కులు పెద్ద పెద్ద యంత్రాల ద్వారా మట్టి తవ్వకాలు చేపట్టి, టిప్పర్ల ద్వారా తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అక్రమార్కులందరూ సిండికేట్‌గా మారడం గమనార్హం. గ్రామాల్లో పెద్దమనుషులుగా చెలామణి అయ్యే వారికి డబ్బులు ముట్టజెప్పి నల్లమట్టి దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. వారం పది రోజులుగా నందిపేట్ మీదుగా ఆర్మూర్ చుట్టుపక్కల మండలాలకు నిత్యం టిప్పర్ల ద్వారా నల్లమట్టిని తరలిస్తున్నారు నల్లమట్టి తవ్వకాలకు అసలు వీరు అనుమతి తీసుకున్నారా లేదా అనేది ప్రశ్నార్థకం. నల్లమట్టిని తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకొని ఎంతో మంది గాయపడిన సందర్భాలూ ఉన్నాయి. ఈ సీజన్‌లోనూ చౌడమ్మ కొండూర్ దారిలో టిప్పర్ ఢీకొని బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదాలపై గతేడాది చౌడమ్మ కొండూర్ గ్రామస్తులు రాస్తారోకోలు, నిరసనలు చేసినప్పటికీ నల్లమట్టి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడలేకపోయింది.

నిర్మల్ జిల్లా నుంచి మట్టిని తవ్వే యంత్రాలు..

చౌడమ్మ కొండూర్, ఉమ్మెడ, అలాగే గోదావరి నదికి అవతలి ఒడ్డున ఉన్న నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామానికి సమీపంలోని గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి మట్టిని తవ్వే మిషన్లను తీసుకువచ్చి టిప్పర్లలో నింపుతూ వ్యాపారం సాగిస్తున్నారు. గోదావరిలో నీరు తగ్గిన కొద్దీ నల్ల మట్టిని తవ్వకాలు జోరుగా చేపడుతున్నారు. ఓవర్‌లోడ్‌తో ఇటీవల కాలంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఓవర్‌లోడ్ కారణంగా ఈమధ్యకాలంలో వేసిన రోడ్లు సైతం గుంతలు ఏర్పడి దెబ్బతింటున్నాయి. ప్రస్తుతం ఓవర్‌లోడ్ తగ్గినా, వాహనాల వేగం నియంత్రించిలేకపోతున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ, మైనింగ్, రెవెన్యూ, రవాణా, పోలీసుశాఖ అధికారులు స్పందించి నల్లమట్టి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు

# ఇందిరమ్మసామూహికగృహప్రవేశాలు



**ప్రజా జ్యోతి మే 30** మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంక్రింద. నిర్మాణం పూర్తయిన గృహాల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు తేదీ 01-06-2026 న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గౌరవ జిల్లా కలెక్టర్ గారి సూచనల ద్వారా నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు సంబంధిత గ్రామ పంచాయితీలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల సమక్షంలో నిర్వహించబడనున్నందున, గౌరవ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. కావున లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేసుకొని నిర్ణీత సమయానికి సిద్దంగా ఉండవలసినదిగా తెలియజేయడమైనది. మండల ప్రజలకు ఈ సమాచారాన్ని విస్తృతంగా చేరవేసి, కార్యక్రమాల విజయవంతానికి సహకరించవలసిందిగా పత్రికా మిత్రులను కోరడమైనది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి

# ఆర్టీసీ డ్రైవర్ శ్రామికన్ పోస్టుల భర్తీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ లో ఐటిఐ సర్టిఫికెట్ ఉంటేనే అర్హులని ఇంటర్మీడియట్ ఒకేషనల్ సర్టిఫికెట్ ఉంటే అర్హులు కాదని వారిని కొట్టేశారని దరఖాస్తుదారులు పేర్కొన్నారు.




**నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, మే 30, ప్రజా జ్యోతి** హైదరాబాద్. హైదరాబాద్ మేడ్చల్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ లో ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలో డ్రైవర్ శ్రమకం పోస్టుల భర్తీకి నియామకాన్ని దరఖాస్తుల స్వీకరించింది వాటిలో 20 రోజుల నుండి కండ్లకోయ మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుంది. శ్రామికన్ పోస్టుల్లో ఐటిఐ, లేదా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ రెండు సంవత్సరాలు కోర్సు చేసి ట్రైనింగ్ పొందిన వాళ్ళు ఉన్నారు ఈ వెరిఫికేషన్ లో ఈ సర్టిఫికెట్ పనికిరాదని పోలీస్ అధికారులు నిర్ధారించి నాట్ క్వాలిఫైడ్ అని పంపిస్తున్నారు. ఇది కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ప్రవేశపెట్టింది దాదాపు ఐటిఐ తో సమానం ఈ సర్టిఫికెట్ కేంద్రంలో రైల్వేలో అప్రెంటిస్ కోసం కానీ ఉద్యోగం కోసం కానీ దరఖాస్తు చేసుకుంటే వారి స్వీకరిస్తున్నారు వీడు కూడా అదే విధంగా అప్లై చేసుకుంటే ఆర్టీసీలో కూడా స్వీకరించుకున్నారు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ వచ్చేసరికి ఈ సర్టిఫికెట్ పనికి రాదని చెప్తున్నారు ఇది ఎంతవరకు న్యాయమని దరఖాస్తు చేసుకున్న వారు వాపోతున్నారు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ తో పాలిటెక్టివ్ కళాశాలలో చదువుకుంటే రెండో సంవత్సరంలో డైరెక్టా జాయిన్ కావచ్చు అలాంటి సర్టిఫికెట్ను ఇది పనికిరాదని ఆర్టీసీ అధికారులు పోలీస్ ఎంక్వయిరీ అధికారులు చెప్పడం చాలా తప్పు లేదా సర్టిఫికెట్ల వెరిఫికేషన్

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**రుద్రూర్, మే 30 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలో శనివారం సిమెంట్ బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,మండలంలోని జేయన్సీ కాలనీ సమీపంలో మధ్యాహ్నం సమయంలో సిమెంట్ లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అనంతరం డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ మంత్రి సంతోష్ రెడ్డిని పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**సిరికొండ( ప్రజా జ్యోతి )**మే 30 ఇటీవల మాజీ మంత్రి సంతోష్ రెడ్డి సతీమణి విజయ రెడ్డి మరణించిన తర్వాత వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రగీతా కార్మిక చైర్మన్ మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి మాజీ మంత్రి సంతోష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నిజాంబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గోదావరిలో ఇసుక మాఫియా



గోదావరిలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నది. ధర్మపురి మండలం చివరి గ్రామం ఆరెపల్లి కేంద్రంగా బరితెగిస్తున్నది. పగలూ రాత్రి అనే తేడా లేకుండా, డోజర్లను పెట్టి ఇష్టారాజ్యంగా తోడుతున్నది. నీటి పాయలను కూడా మలుపుతూ.. 20 మీటర్ల మేర లోతులో తవ్వుతున్నది. ఆపై నిత్యం వందలాది ట్రాక్టర్లలో తీసుకెళ్లి గ్రామంలో డంప్ చేస్తూ.. టిప్పర్లలో బయటికి తరలిస్తూ నెలకు రూ.3కోట్లకు పైనే దందా చేస్తున్నది. సహజ వనరులను దోపిడీ చేస్తూ.. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నా యంత్రాంగం చోద్యం చూడడంపై జలవనరుల శాఖ నిపుణులు, ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఇప్పటికైనా మేలుకొని సహజవనరులను కాపాడాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

గోదావరి తీరం ఆనుకొని ఉన్న ధర్మపురి మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. నది ఒడ్డున ఉన్న ఆరెపల్లి గ్రామం అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. ఈ గ్రామ ఒడ్డు నుంచి అవతలి ఒడ్డు దాకా దాదాపు రెండుకిలోమీటర్లకు పైనే నది వెడల్పు ఉంటుంది. ఇదే అక్రమార్కులకు వరంలా మారింది. మండలంలో ఈ గ్రామం చివరగా ఉండడంతో ఎంతతోడుకుంటే అంతఅన్నట్టు హద్దు లేకుండా పోయింది. ప్రస్తుతం వేసవి కావడంతో ప్రవాహం తగ్గడం, నది ఒకటి, రెండు పాయలుగా మాత్రమే ప్రవహిస్తుండడంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ట్రాక్టర్లు, డోజర్లను అవలీలగా నదిలోకి దించి, పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను ఎడాపెడా తోడేస్తున్నారు. అవసరమైతే పాయలుగా ప్రవహించే నదీ ప్రవాహ దిశను మార్చి తవ్వుతున్నారు. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రాక్లర్లు, టిప్పర్లలో తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే ఎంతటి దౌర్జన్యానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉంది. మాఫియాపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తున్నది. అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాల వల్ల ఆరెపల్లి గ్రామమే కాకుండా దొంతాపూర్, తీగలధర్మారం, తదితర గ్రామ రహదారులు దెబ్బతింటుండగా, దుమ్ము కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల హడావిడితో రాత్రుళ్లు నిద్రలు పట్టడం లేదని వాపోతున్నారు.

### నెలకు రూ.3కోట్ల పైనే వ్యాపారం?

ఆరెపల్లిలో సాగుతున్న ఇసుక అక్రమ రవాణా చిన్నస్థాయి దందా కాదు. నెలకు కోట్ల రూపాయల దందా సాగుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డోజర్లను నదిలో నుంచి ఇసుకను తోడి ట్రాక్టర్లలో నింపి, డంపులుగా పోగు చేసి అక్కడి నుంచి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలించే వ్యవహారం రోజుకు వందల ట్రిప్పులతో సాగుతున్నదని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో ఇంటికో ట్రాక్టర్ అన్నట్టు ఉండడం చూస్తే అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థమైపోతుంది. గ్రామంలో తక్కువలో తక్కువ 150 ట్రాక్టర్లు ఉన్నాయి. ఒక్కో ట్రాక్టర్ కనీసం 5ట్రిప్పుల ఇసుకను గోదావరి నుంచి ఒడ్డుకు చేరుస్తుంటుంది. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు ధర రూ.1500 వరకు చార్జ్ చేస్తారు. అంటే ఒక్కో ట్రాక్టర్ రోజుకు కనీసం 5 ట్రిప్పుల ఇసుకను తోడినా సంపాదన రూ.7500 అవుతుంది. ప్రస్తుతం రోజుకు 150 ట్రాక్టర్లు నడుస్తుండగా, రూ.11లక్షల 25వేల విలువైన ఇసుక తరలిపోతున్నది. అంటే నెలకు రూ.3కోట్లకు పైనే దందా సాగుతున్నట్టు తెలుస్తున్నది.

### శాఖలు ఎన్నో.. చర్యలు శూన్యం?

గోదావరి నదిలో కనిపించే ఇసుక ఒక్కరోజులో ఏర్పడేది కాదు. ఇది వేల సంవత్సరాల ప్రకృతి ఫలం. అవసరానికి మించి తవ్వితే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు నదీ ప్రవాహ దిశమారుతుంది. వరదల ప్రమాదం పెరుగుతుంది. వంతెనల పునాదులు బలహీనపడే ప్రమాదముంటుంది. నదీ జీవవ్యవస్థ కూడా దెబ్బతింటుందని జలవనరుల శాఖ నిపుణులు, భూగర్భ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇసుక అక్రమరవాణా అనేది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాదు. అది ప్రకృతి సంపదపై జరుగుతున్న దోపిడీ. దానిని అడ్డుకోవడంలో గనులు, భూగర్భశాఖ పాత్ర అత్యంత కీలకం. ఈ శాఖతో పాటు పోలీస్ శాఖ, రెవెన్యూ, రవాణా శాఖ, నదుల భద్రతకోసం ఇరిగేషన్ శాఖ, మొత్తం వ్యవహారాన్ని సమన్వయం చేయడానికి జిల్లా యంత్రాంగం ఉంది. ఇన్ని శాఖలు, ఇంతటి వ్యవస్థ ఉన్నా అక్రమ రవాణా మాత్రం ఆగకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిజంగా చిత్తశుద్ధితో ముందుకు వస్తే అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు.

### అత్యంత ప్రమాదకరంగా తవ్వకాలు

ఇసుక రవాణాకు అధికారులు అనుమతి ఇచ్చినా.. నిబంధనల ప్రకారం కేవలం రెండు క్యూబిక్‌మీటర్లలోతు వరకే తోడాల్సి ఉంటుంది. కానీ, ఆరెపల్లిలో అడ్డూఅదుపు లేకుండా దాదాపు 20 మీటర్ల లోతువరకు తోడేస్తున్నారు. ఇది సాధారణ తవ్వకం కాదని, అత్యంత ప్రమాదకరమని, నది సహజ నిర్మాణాన్నే దెబ్బతీసే చర్యగా అధికారులు చెబుతున్నారు. దీని వల్ల భగర్భ జలాలు పడిపోవడంతో పాటు వరదల సమయంలో నీటివేగం పెరిగి సమీప గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వ్యవసాయం..

# ఇదే ప్రధాని మోదీ ధ్యేయం

### సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు



**జూలూరుపాడు :** దేశంలోని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు పూర్తిగా అప్పగించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకు వస్తోందని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు మండల పరిధిలోని వీరభద్రపురం గ్రామంలో కామ్రేడ్ కల్తీ రామన్న అధ్యక్షతన శనివారం జరిగిన మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వ్యవసాయ రంగాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయంపై రైతాంగానికి ఉన్న హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో రైతులు పత్తి వంటి పంటలను ఎంత మేర సాగు చేయాలి, ఏయే పంటలు పండించాలనే విషయాలను సైతం అమెరికా కనుసన్నల్లోనే మోదీ ప్రభుత్వం మన దేశ రైతులపై రుద్దుతోందని ధ్వజమెత్తారు. దేశంలో రైతాంగం ఇప్పటికే అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని, ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలు మార్కెట్‌లో తడిసిపోతున్నా, నిల్వ చేసుకునే సదుపాయాలు లేక, మద్దతు ధర లభించక కొనే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైఫల్యం వల్లే రైతులు తమ పంటను దళారీలకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితిని ప్రభుత్వమే కల్పిస్తోందని, దళారీ వ్యవస్థను కేంద్రం పెంచి పోషిస్తోందని విమర్శించారు. ?ఈ మహాసభ ప్రారంభానికి ముందు కామ్రేడ్ కల్తీ రామన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ వల్లోజు రమేష్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, కార్యదర్శి నివేదికను బి.గోపి సభ ముందుంచారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కామ్రేడ్ వల్లోజు రమేష్ మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీన బూర్గంపాడు మండలం సారపాకలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు రైతు కూలీలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కల్తీ నరసింహారావు, కల్తీ రామన్న, ఐఎఫ్‌టీయూ నాయకులు కూరాకుల నరసింహారావు, లిక్కి నరేష్, కల్తీ సురేష్, కల్తీ లక్ష్మయ్య, జాతర నరసింహారావు పాల్గొన్నారు.

## ఎస్‌వో టు జీఎం జి.వి.కోటిరెడ్డి పదవీ విరమణ..

# ఎస్ అండ్ పీసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**రుద్రంపూర్, మే 30 :** జి.వి.కోటిరెడ్డి తన ఉద్యోగ జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని, సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ అన్నారు. శనివారం కొత్తగూడెం ఏరియాలో ఎస్‌వో టు జీఎంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన జి.వి.కోటిరెడ్డిని ఎస్ అండ్ పీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే, కానీ ఆయన సంపాదించిన గౌరవం, అనుభవం, సత్సంబంధాలకు ముగింపు కాదన్నారు. భవిష్యత్‌లో ఆరోగ్యం, ఆనందం, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో సుఖసంతోషాలతో కూడిన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన సేవలు తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జె.రాంబాబు, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కామరాజ్, షిఫ్ట్ జమేదార్ కమల్ సింగ్, సీనియర్ సెక్యూరిటీ గార్డులు హానోక్ రాజు, త్రిపాఠి, మల్లికార్జున్, సురేశ్, పి.విజయ్‌తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు నూకరాజు, దినేష్ యాదవ్, కామేశ్, మురళి, చంటి పాల్గొన్నారు.

## మా ధాన్యం తేమ చూడండి సారూ..

## తహసీల్దార్ ఆఫీస్ ముందు బస్తాలతో రైతులు



**నెన్నెల :** కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకుందామంటే కష్టాలు తప్పడం లేదు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సారూ మా వడ్ల కాంట చేసి ఇరవై రోజులయింది.. కాంట అయిన బస్తాలను లారిలో ఎక్కించండి అంటే సదరు డీసీఎంస్ నిర్వాహకుడు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదేందీ అని అడిగితే కాంట చేసిన బస్తాలను మరలా వడ్లను కింద పోసి తేమ చూసిన తర్వాతే కాంట చేయాలని అంటున్నారని మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లికి చెందిన రైతులు మెండే కిష్టయ్య, కాల్వ రాజాం, బండి రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారంతా శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు బస్తాలు తీసుకు వచ్చి వారి ఆవేదనను తహసీల్దార్ శ్రీనివాస్‌కు చెప్పుకున్నారు. సారు వాళ్లు పట్టించు కోవడం లేదు మీరన్నా మా వడ్లను తేమ చూసి పంపండి.. అంటూ వేడుకున్నారు. పలుకుబడి ఉన్న వాళ్ళవి తేమ కూడా చూడడం లేదని తమ వడ్లు ఎండలకు ఎండి తేమ 9 వరకు వచ్చిందని రైతులు చెప్పారు. మే 10న కాంట అయిన బస్తాలను ఖాళీ చేయమంటే ఎలా సారు. మళ్లీ కాంట చేస్తే హమాలీ ఛార్జీలు మా మీదనే పడుతున్నాయని ఆందోళన చెందారు. ఇది కావాలనే మమ్ములను వేదిస్తున్నారని ఒక వేళ తమ బస్తాలను లోడింగ్ చేయకుంటే మమ్ములను వేధిస్తున్న వారి పేర్లు రాసి ఇక్కడే చస్తామని కన్నీరు పెట్టారు. దీంతో తహసీల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని రైతులకు నచ్చజెప్పారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మకు

## సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి




**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి అర్పించింది. ఈ మేరకు శనివారం సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. గుండెపోటుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మ శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిల్ కౌన్సిల్ సమావేశంలో మొదటగా కౌన్సిలర్ కాసర్ల పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి కౌన్సిల్‌కు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ పద్మ సంతాపకంగా సమావేశాన్ని నిర్వహించి అనంతరం సమావేశాన్ని జూన్ 3వ తేదీకి వాయిదా వేశారు.

## ఉద్యాన పంటల రైతులకు సబ్సిడీపై

## "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికత అందజేత

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.బంగ కోటేశ్వర్



**చుంచుపల్లి, మే 30 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉద్యాన పంటల రైతులకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ శుభవార్త అందించింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న రైతులకు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికతను సబ్సిడీపై అందించనున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. బంగ కోటేశ్వర్ తెలిపారు. డ్రిప్ ఆటోమేషన్ వ్యవస్థ ద్వారా రైతులు మొబైల్ ఫోన్ లేదా కంట్రోల్ యూనిట్ సహాయంతో నీటి పారుదల వ్యవస్థను సులభంగా నియంత్రించవచ్చు. దీంతో నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్, శ్రమ, సమయం ఆదా అవుతాయని చెప్పారు. నేలలోని తేమ స్థాయిని బట్టి ఆటోమేటిక్‌గా నీటి సరఫరా జరిగే విధంగా ఈ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఈ పథకం కింద ఒక హెక్టారు విస్తీర్ణానికి డ్రిప్ ఆటోమేషన్ యూనిట్ ధర రూ.40,000గా నిర్ణయించారు. ఇందులో రైతులకు 55 శాతం సబ్సిడీగా రూ.22,000 అందించగా, మిగిలిన 45 శాతం అంటే రూ.18,000 రైతులు భరించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ సబ్సిడీని =ఖవ్/ూణవీజ పథకాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఆసక్తి గల రైతులు తమ సమీప ఉద్యాన శాఖ కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం ముందు టీయూసీఐ ధర్నా

### ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్

**ఇల్లెందు :** ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శనివారం ఇల్లెందు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మృతుల కుటుంబాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న నలుగురు కార్మికులు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. దీంతో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ శ్రీకాంత్.. మృతుల కుటుంబాలు, యూనియన్ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలిని, కౌన్సిల్ సమావేశం చాంబర్‌కు పిలిపించి చర్చలు జరిపారు. ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరగా చైర్మన్, కమిషనర్ నాలుగు రోజులు టైం ఇవ్వాలని వాళ్లకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## బిజినెస్

### ఎల్ఐసీ ఇక రియల్టీపై ఫోకస్




**న్యూఢిల్లీ:** రియల్టీ ఆస్తుల నుంచి మెరుగైన రిటర్నులను సాధించాలని ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ చూస్తోంది. ఇందుకుగాను విడిగా అనుబంధ సంస్థ ఏర్పాటు అవకాశాలను అన్వేషిస్తోంది. భారీగా ఉన్న ఆస్తులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా తాజా ప్రణాళికలకు తెరతీయనుంది. కంపెనీ ఆస్తుల కనీస విలువ రూ. 60,000 కోట్లుగా అంచనా వేసింది. కార్యకలాపాల నిర్వహణలో భాగంగా గత 7 దశాబ్దాలుగా రియల్టీ ఆస్తులను సమకూర్చుకుంటున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ ఆర్.దొరైస్వామి పేర్కొన్నారు. వెల్లడించారు. సొంత వినియోగంతోపాటు రిటర్నులకు వీలున్న పెట్టుబడి వ్యూహాలతోనూ ఆస్తులను కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల కంపెనీ మొత్తం రియల్టీ పోర్ట్‌ఫోలియోపై పూర్తిస్థాయిలో సమీక్ష చేపట్టినట్లు తెలియజేశారు. తద్వారా కంపెనీకి లభిస్తున్న రిటర్నులు, ఆర్జన(ఈల్డ్స్)ను సమీక్షించడంతో పాటు.. మరింత మెరుగైన రిటర్నులకున్న అవకాశాలను అన్వేషించనున్నట్లు వివరించారు. అటు పాలసీదారుల రిటర్నులను పెంచడంతోపాటు.. ఇటు సంస్థ లాభదాయకతను మెరుగుపరిచే లక్ష్యం పూర్తిస్థాయిలో విశ్లేషిస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ..
### క్యూ4లో రూ.2,537 కోట్ల నష్టం



**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ గట్టిగానే తాకింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ. 2,536.9 కోట్ల నష్టాలను చవిచూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నదని, ముఖ్యంగా నిర్వహణ సమస్యలు అధికం కావడం, రూపాయి తరుగుదల మొత్తం లాభాలపై ప్రతికూల ప్రభావం చూపిందని ఇండిగో పేర్కొంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ. 3,067.5 కోట్ల లాభాన్ని గడించింది. అలాగే సమీక్ష కాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన మూడు శాతం ఎగబాకి రూ. 23,830.7 కోట్లకు చేరుకున్నట్టు ఇండిగో వివరించింది.

# నేరుగా ఆర్థిక శాఖ బృందాలే వచ్చేస్తున్నాయ్

## విధానాల రూపకల్పనకు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ
## దేశవ్యాప్తంగా పరిశ్రమల సందర్శనకు ఆర్థిక శాఖ కసరత్తు

**న్యూఢిల్లీ:** ఆర్థిక విధానాలు .. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనకు, పశ్చిమాసియా సంక్షోభంపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోతగిన చర్యల గురించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, పరిశ్రమ క్లస్టర్లను సందర్శించడంపై కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక వ్యవహారాల విభాగం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ఆర్థిక శాఖలోని అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి లేదా డైరెక్టర్ సారథ్యంలో అయిదుగురు వరకు సభ్యులతో బృందాలను ఏర్పాటు చేస్తారు. ఈ బృందాలు భారీ, మధ్య, చిన్న తరహా తయారీ యూనిట్లను సందర్శిస్తాయి. వివిధ రంగాల వ్యాప్తంగా విధానాలు, నిర్వహణపరమైన సవాళ్లను పరిశీలిస్తాయి. మౌలిక సదుపాయాలు, రెగ్యులేటరీ అవరోధాలు, సరఫరా వ్యవస్థలో అవాంతరాలు, నిధుల లభ్యతపరమైన సవాళ్లు, నైపుణ్యాల్లో కొరత, సాంకేతికత వినియోగం మొదలైన అంశాలు వ్యాపారాలపై చూపుతున్న ప్రభావాల గురించి నేరుగా తెలుసుకుంటాయి. ఒక్కో విడతలో కనీసం రెండు స్టార్టప్‌లతో పాటు తయారీ, ఇన్‌ఫ్రా, పరిశోధనలు తదితర రంగాల సంస్థలను సందర్శించి, పరిస్థితుల గురించి బృంద సభ్యులు తెలుసుకుంటారు. కొన్ని రంగాలపై ప్రభుత్వం గణనీయంగా వ్యయం చేస్తున్నప్పటికీ, వివిధ కారణాలరీత్యా ప్రైవేట్ పెట్టుబడులు ఇంకా




పుంజుకోవడం లేదు. పశ్?చమాసియా సంక్షోభం వల్ల రూపాయి బలహీనపడటం, క్రూడాయిల్ రేట్లు పెరగడం తదితర సవాళ్లు వీటికి తోడయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ కసరత్తు ప్రాధాన్యం సంతరించుకుంది.

# వాహనదారులకు షాక్.. సీఎన్‌జీ ధరలు మళ్లీ పెంపు

ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో వాహనదారులకు మరోసారి ఇంధన భారం పెరిగింది. మహానగర్ గ్యాస్ లిమిటెడ్ (ఎంజీఎల్) సీఎన్‌జీ ధరలను కిలోకు రూ. 2 పెంచింది. దీంతో సీఎన్‌జీ ధర కిలోకు రూ. 84 నుంచి రూ. 86కు చేరుకుంది. శనివారం నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి.

**పీఎన్‌జీ ధరలకూ పెరుగుదల**

సీఎన్‌జీతో పాటు గృహ వినియోగానికి ఉపయోగించే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) ధరలను కూడా ఎంజీఎల్ పెంచింది. యూనిట్‌కు 50 పైసలు పెంచడంతో ప్రస్తుతం వినియోగదారులు యూనిట్‌కు రూ. 52 చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల 31 లక్షలకు పైగా కుటుంబాలపై ప్రభావం పడనుంది.

**పెరుగుతున్న గ్యాస్ సేకరణ ఖర్చులే కారణం**

దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, అధిక ధరలతో గ్యాస్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం, రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాలతో గ్యాస్ సేకరణ వ్యయం గణనీయంగా పెరిగిందని ఎంజీఎల్ వెల్లడించింది. అయినప్పటికీ ఖర్చులను తగ్గిస్తూ వినియోగదారులకు గరిష్ఠ ప్రయోజనాలు అందించే మార్గాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవలి కాలంలో సీఎన్‌జీ ధరలు పెరగడం ఇది రెండోసారి. గత మే 14న కూడా ఎంజీఎల్ కిలోకు రూ. 2 చొప్పున ధరలను పెంచింది. తాజా పెంపుతో ఆటోరిక్షాలు, ట్యాక్సీలు, బస్సులు సహా సీఎన్‌జీ ఆధారిత రవాణా సేవల నిర్వహణ వ్యయాలు మరింత పెరగనున్నాయి. ముంబై, థానే, నవీ ముంబైతో పాటు ఎంఎంఆర్‌లోని ఇతర ప్రాంతాల్లో ఈ ధరల పెంపు అమలులోకి వచ్చింది. ఎంజీఎల్ గ్యాస్ సరఫరా నెట్‌వర్క్ కళ్యాణ్, రాయ్‌గఢ్, రత్నగిరి, లాతూర్, ఉస్మానాబాద్, చిత్రదుర్గ, దావణగెరె వంటి ప్రాంతాలకు కూడా విస్తరించి ఉంది.




**పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే ఇంకా చౌకే**

ధరలు పెరిగినా కిలోమీటరుకు అయ్యే నిర్వహణ వ్యయపరంగా సీఎన్‌జీ ఇప్పటికీ పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే చౌకైన ప్రత్యామ్నాయంగానే కొనసాగుతోంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.21గా, డీజిల్ ధర రూ. 97.83గా నమోదైంది. దీంతో రవాణా రంగంపై ఇంధన వ్యయాల భారం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# మళ్లీ హిట్ వికెట్‌గా సాయి సుదర్శన్ ఔట్..
# ఐపీఎల్ చరిత్రలో అరుదైన అప్రతిష్ట

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌లో సాయి సుదర్శన్‌ని దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో హిట్ వికెట్‌గా ఔటైన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్.. తాజాగా క్వాలిఫయర్-2లోనూ అదే తరహాలో పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటవడంతో సాయి సుదర్శన్ ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డును తన పేరిట నమోదు చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ ఓవర్‌లో ఐదో బంతిని బ్రిజేష్ శర్మ ఫుల్‌టాస్‌గా వేయగా, సాయి సుదర్శన్ ఆఫ్‌సైడ్ వైపు భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బంతి బౌండరీ దిశగా వెళ్లినప్పటికీ, షాట్ ఆడే క్రమంలో అతని చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లపై పడింది. దీంతో బేల్స్ కిందపడటంతో అంపైర్లు అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. ఈ ఔట్‌పై కామెంటరీ బాక్స్‌లో ఉన్న మాజీ భారత కోచ్ రవిశాస్త్రి సరదాగా స్పందించారు. "ఫెవికాల్ ఎక్కడ? బంక జిగురు ఎక్కడ?" అంటూ చమత్కరించడంతో ప్రేక్షకులు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సాయి సుదర్శన్ హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటైన తొలి బ్యాటర్‌గా అతడు అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. అయితే ఈ



దురదృష్టకర ఔట్‌కు ముందు సాయి సుదర్శన్ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనింగ్ భాగస్వామిగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో సాయి హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, గిల్ అద్భుత శతకంతో జట్టుకు బలమైన పునాది వేశాడు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 96 పరుగులతో చెలరేగగా, రవీంద్ర జడేజా 45 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ ఛేదనలో సాయి సుదర్శన్ హిట్ వికెట్ ఘటన మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా, "అయ్యో సాయి.. మళ్లీ అదే దురదృష్టం", "ఇంత మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌కు ఇలా జరగడం బాధాకరం" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

## స్పోర్ట్స్

### హిత్ శర్మ వద్దు..
### ముంబై కెప్టెన్‌గా అతడే సరైనోడు



ఐపీఎల్-2026 సీజన్‌లో ఘోర ప్రదర్శన తర్వాత ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తీవ్రమైన మానసిక ఒత్తిడి, అంతర్గత విభేదాలు, శారీరక అలసటతో సతమతమవుతున్న ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. ముంబై ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సీజన్ మధ్యలోనే పాండ్యా తన నిర్ణయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్‌కు తెలియజేసినట్లు ఐపీఎల్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఐపీఎల్-2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ యాజమాన్యం రోహిత్ శర్మను తప్పించి మరి తమ జట్టు పగ్గాలను హార్దిక్‌కు అప్పగించింది. కానీ వారి నమ్మకాన్ని పాండ్యా నిలబెట్టుకోలేకపోయాడు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత సీజన్‌లో క్వాలిఫయర్-2 వరకు ముంబైని పాండ్యా తీసుకొచ్చాడు. కానీ తాజాగా ఎడిషన్‌లో మాత్రం పాండ్యా కెప్టెన్‌గా, వ్యక్తిగత ప్రదర్శన పరంగా దారుణంగా విఫలమయ్యాడు. 14 మ్యాచ్‌లు ఆడిన ముంబై ఇండియన్స్ కేవలం నాలుగింట గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం కూడా హార్దిక్ కెప్టెన్సీపై అసంతృప్తిలోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఐపీఎల్-2027కు ముందు పాండ్యా నేరుగా మెగా వేలంలోకి వస్తాడా? లేదా ట్రేడింగ్ పద్ధతి ద్వారా మరేదైనా జట్టుతో ఒప్పందం కుదుర్చుకుంటాడా అనేది ఇంకా స్పష్టత లేదు. దీంతో వచ్చే ఏడాది సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఐదు టైటిల్స్‌ను అందించిన రోహిత్ శర్మ మరోసారి ముంబై జట్టు పగ్గాలను చేపట్టేందుకు సిద్ధంగా లేదని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ముంబై తదుపరి కెప్టెన్ ఎవరన్న విషయంపై భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. "ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ బెస్ట్ ఛాయిస్. మళ్లీ రోహిత్ శర్మను కెప్టెన్‌గా నియమించడం అనేది వెనక్కి అడుగు వేయడమే అవుతుంది. ఎందుకంటే రోహిత్ వయస్సును కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సూర్యనే బెటర్" అని జాఫర్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

### 53 కేజీల కేటగిరీలో.. వినేశ్ పోగట్ ఫస్ట్ విక్టరీ

న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ పోగట్ విక్టరీ కొట్టింది. ఇవాళ జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7-1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడింది. ఇక సెకండ్ పీరియడ్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3-0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7-0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది. వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషూతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో



పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.



## ఓటీటీలో దూసుకెళ్తున్న 'డ్రింకర్ సాయి'

ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ధర్మ మహేశ్ హీరోగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 2024 డిసెంబర్‌లో థియేటర్స్‌లో విడుదలై యావరేజ్ టాక్ సంపాదిం చుకుంది. కానీ దాదాపు ఏడాదిన్నర ఓటీటీలోకి వచ్చి.. ఇక్కడ మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.




## సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ షర్ట్‌లెస్ లుక్‌లో, ఒంటిపై గాయాలు, బ్యాండేజీలతో కనిపించి అభిమానుల్లో భారీ అంచనాలను పెంచేశారు. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో ఉన్న ప్రభాస్ లుక్.. సందీప్ వంగా మునుపటి చిత్రం 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్‌ను గుర్తుచేసేలా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు.

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి 'కరుప్పు'.. బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సూర్య డివైన్ బ్లాక్‌బస్టర్




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే రెండు వారాల విజయవంతమైన రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడో వారంలోకి కూడా అదే జోరుతో అడుగుపెట్టింది. సాధారణంగా పెద్ద సినిమాల వసూళ్లు రెండో వారానికే తగ్గుముఖం పడుతుంటాయి. కానీ 'కరుప్పు' మాత్రం వీక్‌డేస్‌లో కూడా బలమైన కలెక్షన్లు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. మూడో వారంలో కూడా థియేటర్లలో బలమైన ఆక్యుపెన్సీ కొనసాగుతుండటంతో ఈ చిత్రం ఫైనల్ రన్ ముగిసే సమయానికి మరిన్ని చారిత్రాత్మక రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కెరీర్‌లోనే కాకుండా, తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.

## 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్ రిలీజ్.. జూన్ 22 నుండి స్ట్రీమింగ్!




హాలీవుడ్ పాపులర్ ఫాంటసీ డ్రామా సిరీస్ 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. వెస్టరోస్ సామ్రాజ్యంలో ఐరన్ థ్రోన్ కోసం జరిగే భీకర పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. రక్తపాతం లేకుండా కింగ్స్ ల్యాండింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రైలర్ ప్రారంభంలో రాన్యా టార్గేరియన్ చెప్పినప్పటికీ, పరిస్థితులు దానికి భిన్నంగా మారి ఆమె తన డ్రాగన్లు, సైన్యంతో నగరాన్ని ముట్టడించడం, అది అగ్నికీలల్లో చిక్కుకోవడం ఇందులో చూపించారు. ముఖ్యంగా అత్యంత రక్తపాతంతో కూడిన నౌకా యుద్ధంగా పేరొందిన 'బాటిల్ ఆఫ్ ది గల్లెట్'ను ఈ సీజన్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రేజీ సిరీస్ భారతదేశంలో జూన్ 22 నుంచి 'జియోహాట్‌స్టార్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## యాక్షన్ మోడ్‌లో కరిష్మా కపూర్.. ఆసక్తికరంగా 'బ్రౌన్' ట్రైలర్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఆమెలో ఎన్నో లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ, జీవితంలో ముందుకు సాగే పట్టుదల ఉంది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి" అని పేర్కొన్నారు. అలాగే నటుడు జిష్షూ సేన్‌గుప్తా మాట్లాడుతూ, ఈ సిరీస్ కేవలం ఒక సాధారణ సస్పెన్స్ థ్రిల్లర్‌లా కాకుండా, ప్రతి పాత్రలోనూ ఎంతో లోతు, భావోద్వేగాలు ఉంటాయని, కోల్‌కతా నగరం ఈ కథలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967